## పౌష్టికాహారం అందించాలి



పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్లు అందించే పౌష్టికాహారం అందించాలని, అందుకు ప్రతి ఒక్కరూ అమ్మమాట – అంగన్‌వాడీ బాట పట్టేలా పాటుపడాలని దూలపల్లి 28వ వార్డు కౌన్సిలర్ డప్పు కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అంగన్‌వాడీ మూడవ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎస్.సుకన్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్పందన పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్

## అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి



అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కోరారు. సోమవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. జీవో 10ను రద్దు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ పెంపు, వీఆర్‌ఎస్ సౌకర్యం, పాత పద్ధతిలో పదోన్నతులు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కృష్ణ, పార్టీ నాయకులు సంజీవరెడ్డి, గౌతం గౌడ్, జిల్లా గణేశ్, జ్ఞానేశ్వర్, రఘునాథ్, శోభన్, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

- మియాపూర్

# అక్రమ నిర్మాణంపై నామమాత్రపు చర్యలు

## అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లే కారణం



బాచుపల్లి అక్రమ నిర్మాణం

దుండిగల్, జూలై 15 : అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకునేందుకు నిజాంపేట్ కార్పొరేషన్ అధికారులు వెనకడుగు వేస్తున్నారు. లెక్కకుమిక్కిలి ఫిర్యాదులు అందినా.. పత్రికల్లో కథనాలు వెలువడినా.. తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే ఇందుకు స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లే కారణమని సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది. ఇందుకు సోమవారం అధికారులు చేపట్టిన నామమాత్రపు కూల్చివేతలే నిదర్శణంగా నిలుస్తాయంటున్నారు స్థానికులు. కార్పొరేషన్ పరిధి, 1వ డివిజన్, బాచుపల్లి క్రాంతినగర్ కాలనీలో ఓ వ్యక్తి స్టిల్ట్ +2 అంతస్తులకు కార్పొరేషన్ నుంచి అనుమతులు పొంది ఆరు అంతస్తులు నిర్మించడంతో పాటు మరో అంతస్తు నిర్మించేందుకు పిల్లర్లు రైజ్ చేస్తున్న విషయాన్ని సోమవారం 'నమస్తే తెలంగాణ' తెలంగాణ దినపత్రిక 'అక్రమార్కులకు అధికార పార్టీ అండ ' పేరుతో కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే.

### హడావుడి చేసిన అధికారులు

అయితే కథనాకికి స్పందించినట్లే హడావుడి చేసిన అధికారులు చేతల్లో మాత్రం చూపించలేదనే విమర్శలు వినిపించారు. ఓ సామాన్యుడు అనుమతులకు మించి పెంట్ హౌస్ నిర్మిస్తేనే 'బ్రేకర్లు, గ్యాస్ కట్టర్ల' తోస్లాబ్‌లను గుల్లచేసే టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇక్కడ సరిపడా మ్యాన్‌పవర్ (సిబ్బంది)ని పంపలేక పోయారని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకరిద్దరు సిబ్బంది వచ్చి, ఒకటి రెండు పిల్లర్లను విరగొట్టి 'మమా' అనిపించేశారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు రికార్డుల్లో చర్యలు తీసుకున్నట్లు చూపించేందుకే ఆమాత్రం కూల్చివేశారు తప్పా..! ఇష్టం లేదంటున్నారు స్థానికులు.

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో..



బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ పూజలు చేశారు. ఆషాఢం సందర్భంగా ఆదివారం ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామదేవత ఎల్లమ్మ దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండడాలనని కోరుకున్నట్లు తెలిపారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

## అక్రమ నిర్మాణాలపై వెల్లువెత్తిన ఫిర్యాదులు



కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్‌పై ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్, జూలై 15 : కుత్బుల్లాపూర్ – గాజురామారం సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అత్యధికంగా టౌన్‌ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో 12 ఫిర్యాదులు రాగా వీటిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో 7, ఇంజినీరింగ్‌లో 3, ఎలక్ట్రికల్‌లో 1, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో 11 ఫిర్యాదులు రాగా వీటిలో టౌన్‌ప్లానింగ్‌లో 6, ఇంజినీరింగ్‌లో 4, హెల్త్ శానిటేషన్‌లో 2 ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వచ్చిన ఫిర్యాదులో ఆయా విభాగాల అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీసీలు మల్లారెడ్డి, నర్సింహ ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రజావాణికి 25 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 15 : కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 25 ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జడ్సీ అపూర్వ్ చౌహాన్, అధికారులు ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జోన్ ఆఫీస్‌తో పాటుగా.. ఆయా సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా..



రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తున్న శంభీపూర్‌కృష్ణ

దుండిగల్, జూలై 15 : మౌలిక వసుతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు (డీ.పోచంపల్లి)లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక కౌన్సిలర్ బొంగునూరి రమాదేవితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటించిన కృష్ణ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని కోరారు. నాణ్యతలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న డీ.పోచంపల్లి బీఆర్‌ఎస్ నాయకుడు వేణుగౌడ్ మాతృమూర్తిని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. యోగాక్షేమ విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి, మున్సిపల్ బీఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేశ్ ముదిరాజ్, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్, నాయకులు వేణుగౌడ్, దుండిగల్ మున్సిపల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొక్కండ శ్రీధర్,రాజు, గణేశ్, మహేశ్, కృష్ణ, శివ, సందీప్‌యాదవ్ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు డివిజన్ (129) కార్పొరేటర్ మంత్రి సత్యానారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు ఆయన మాట్లాడుతూ బస్తీలు, కాలనీల్లో కనీస వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

- దుండిగల్

## గౌరవ వేతనం ఇవ్వాలి..



పొదుపు మహిళా సమాఖ్య లీడర్లు సీఐటీయూలో చేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మహిళలు

బాలానగర్, జూలై 15 : రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బాలానగర్ మండలం పొదుపు మహిళా సమాఖ్య లీడర్లు సీఐటీయూలో చేరారు. సోమవారం చెరబండరాజునగర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన పొదుపు మహిళా సమాఖ్య లీడర్ల సమావేశంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళా సమాఖ్య లీడర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా వడ్డీలు వసూలు చేస్తూ జీహెచ్‌ఎంసీకి అందజేస్తున్న లీడర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ కంటే జూనియర్లకు ఆర్పీలుగా నియమించి గౌరవ వేతనం ఇస్తున్న నేపథ్యంలో పొదుపు మహిళా సమాఖ్య లీడర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, లేని పక్షంలో ఆందోళన బాట పడుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకురాలు ఏ విజయ, సమాఖ్య లీడర్లు దేవి, సంతోషి, స్వరూప, లావణ్య, అనంతలక్ష్మి, సరస్వతి, యోగేశ్వరి, భాగ్యలక్ష్మి, లత, మధులత, కవిత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 15: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పా రు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.



మూసాపేటలోని పంచశీల పాఠశాలలో ఫ్రూట్స్ డే వేడుకలు సందడిగా సాగాయి. పాఠశాలలో చిన్నారులకు పండ్ల విశిష్టత, పండ్లు తినడం వల్ల లాభాలపై అవగాహన కల్పించామని, విద్యార్థులు ఆయా పండ్ల గొప్పతనాన్ని వివరించామని పాఠశాల చైర్‌పర్సన్ డీ అనిత తెలిపారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

## ప్రేమ్‌నగర్‌లో వ్యర్థాల తొలగింపు



నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

శేరిలింగంపల్లి సర్కిల్ –20 పరిధి కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బీ – బ్లాక్ కాలనీ రోడ్డుపై పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలపై నమస్తే తెలంగాణలో వచ్చిన ' చెత్తతో బేజారు ' కథనానికి స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం వ్యర్థాలను తొలగించారు. బహిరంగ చెత్త పారవేతపై స్థానికుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు శానిటేషన్ అధికారులు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చెత్తను తొలగించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరారు.

- కొండాపూర్



## బొటానికల్ గార్డెన్స్ సందర్శన

శేరిలింగంపల్లి, జూలై 15 : పర్యావరణ హిత, సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే పనులను తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా చేపట్టాలని సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు. సోమవారం ఆయన కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్‌లో ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎకో టూరిజం ఈడీ రంజిత్ నాయక్, చీఫ్ జనరల్ మేనేజర్ డీవీ రెడ్డి, జనరల్ మేనేజర్ డాక్టర్ జీ స్కైలాబ్, ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, డాక్టర్ వీర కిశోర్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు



శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయంలో కార్పొరేటర్ శిరీషాబాబురావు దంపతులు


కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 15 : బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు జన్మదినం సందర్భంగా.. శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేశారు. సోమవారం కార్పొరేటర్ శిరీషాబారరావు దంపతులు..స్వామివారిని దర్శించుకుని ఏకరుద్రాభిషేకం, స్పర్శ దర్శనం పూజలు చేశారు. ఉదయం మూసాపేటలోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ శిరీషాబాబురావు జన్మదిన వేడుకలు జరిగాయి. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీల అసోసియేషన్, బీఆర్‌ఎస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్, ఉమాకాంత్, అశోక్ రెడ్డి, భాస్కర్‌రావు, సుశీల్‌కుమార్, సంతు, శ్రవణ్, మన్మదరావు, నర్సింగ్‌రావు, రవి, శారద, లక్ష్మీ, సుభాషిణి, లతా, ప్రేమలత పాల్గొన్నారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో వీధులన్నీ జలమయమయ్యాయి. సోమవారం కార్పొరేటర్ సఫ్దార్ నగర్, రాజీవ్‌గాంధీ నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించి, సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్‌జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- అల్లాపూర్



ఆల్విన్ కాలనీ డివిజన్ ఫేజ్ – 2 లాస్ట్ బస్‌స్టాప్ వద్ద వర్షాలకు దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో సయ్యద్, ఫారూక్, ఖలీమ్, రాము, బషీర్, పాల్గొన్నారు. పీజేఆర్ నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించి, విరాళం అందజేశారు.

- మియాపూర్




వారాహి అమ్మవారిని నమ్ముకున్న వారికి శుభమే జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి(కేఎస్‌ఆర్) అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్‌లోని దుర్గామాత ఆలయంలో కొలువుదీరిన వారాహి మాతను సోమవారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆషాఢ నవరాత్రి ఉత్సవాల చివరిరోజు కావడంతో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు.

- దుండిగల్

## ప్రభుత్వ కార్యాలయంలో అనధికారిక వేడుక



వార్డు కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న బండి రమేశ్

అల్లాపూర్, జూలై 15 : ప్రభుత్వం నిర్మించిన జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో విరుద్ధంగా సోమవారం కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ పార్టీ తన జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు. ఏకంగా కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీని కట్టి సంబురాలు చేసుకున్నారు. అధికారిక వార్డు కార్యాలయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలా వాడుకోవడం ఏంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రొటోకాల్ ప్రకారం వార్డు కార్యాలయాన్ని ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్, ఎమ్మెల్యే, ఎంపీ వినియోగించాలి. అది కూడా అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంటుంది. అయినా.. అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంపై మూసాపేట సర్కిల్ ఉపకమిషనర్ రమేశ్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించిగా, అందుబాటులోకి రాలేదు.






## డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్తులు కావాలని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం కూకట్‌పల్లి అశోక గార్డెన్స్‌లో నిర్వహించిన వివేకనంద డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ ముత్తు, కళాశాల చైర్మన్ కె.నరేశ్ హాజరయ్యారు. ఏసీపీ మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలని, సమాజానికి సేవ చేయాలన్నారు. కళాశాల చైర్మన్ నరేశ్ మాట్లాడుతూ.. ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగాలని, దేశాభివృద్ధిలో భాగస్తులు కావాలన్నారు. ఉద్యోగాలను సృష్టించి సమాజానికి సేవచేయాలన్నారు. ఈ వేదికపై విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. కార్యాక్రమంలో కళాశాల డైరెక్టర్ కేవీ లావణ్య, డీన్ మౌనిక, ప్రిన్సిపాల్ బీఎన్ రాజేశ్, వైస్ ప్రిన్సిపాల్ భాగ్య, రాజేశ్వర్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ

## సగర మహిళా, యువజన సంఘాల నూతన కమిటీలు

కొండాపూర్, జూలై 15 : తెలంగాణ రాష్ట్ర సగర మహిళ, యువజన సంఘాల పూర్తిస్థాయి కమిటీలను రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రకటించారు. నూతనంగా నియమితులైన మహిళా, యువజన సంఘం నాయకులతో గచ్చిబౌలిలోని రాష్ట్ర సగర కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన రాష్ట్ర సగర భగీరథ ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతీ సాగర్, రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ముఖ్య సలహాదారు ఆర్‌బీ ఆంజనేయుల సగర, ఇతర సంఘం సభ్యుల సమక్షంలో అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. కమిటీలు సగర జాతి ఐక్యత, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగరలు పాల్గొని నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి సన్మానించారు.



నూతన సగర సంఘాల కమిటీ ప్రతినిధులతో సంఘం ప్రతినిధులు

### ఉపాధ్యాయులకు సన్మానం



కూకట్‌పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాలలో జరిగిన వీడ్కోలు సమావేశంలో హెచ్ఎం నరేందర్‌రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గురాచారి, డీసీఈబీ చైర్మన్ సురేశ్ పాల్గొని ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాలలో అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ



**PUBLIC NOTICE**

The general public are hereby Informed that my client Sri Animireddy Kondababu, S/o Animireddy Gangunaidu, aged about 39 years, Occ: Pvt. Employee. R/o Plot.No.127, Subashnagar, Near Pochamma Temple. Jeedimetla Village. Qutubullapur Mandal, Medchal Malkajgiri District, has entered in to an Agreement of Sale dt.10-07-2024 in respect of all that the Plot bearing No.157/part (North Side Portion), and land admeasuring 100.Sq.yards or Equivalent to 83.6 Sq.meters (out of 200 Sq.yards) In Sy.No.313/Part & 314/part, situated at Venkatadri Nagar, Jeedimetla Village. Quthbullapur Mandal, Under GHMC. Medchal- Malkajgiri District, Telangana State and bounded by: North: Neighbors Land, South. Part of Plot No.157, East: Plot No.156, West: 25' Wide Road with (1) Sri Chimarla Prabakar Reddy S/o Chimarla Buchha Reddy. aged about 50 years. Occ: Business, R/o. Plot No.362. Subash Nagar, Pipeline Road, Jeedimetla, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District-500055, (2) Sri Gilla Mahesh Goud S/o. Late Gilla Subash Goud. aged about 40 years, Occ: Business, R/o. H.No.02-092/2/B/29, Villa, Jeedimetla, Hyderabad-500055 by paying substantial amount as advance sale consideration. If any person / persons have any right, title, interest, claim whatsoever in and over the said property, may approach the undersigned with all relevant documents Within 10 days from the date of this notice, if my clients have not received any objections in respect of the above said sale transaction from anybody within the above stipulated time, my clients shall get registered a sale deed in respect of the said property on their name. Any claims or objections shall not be entertained after the above said stipulated time in respect of the above said sale transaction in any manner.

Sd/- **Pushadapu Subba Rao, Advocate**
R/o. H.No.5-270/02, Chandra Nagar,
Chintal, Hyderabad-500054,
Ph : 9440346561